# ఒగ్గు వాయిద్యం.. కథ చెప్పే కళారూపం



గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

**నవంబర్ 13 తరువాయి**

**129. బుడబుక్కలు గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. సంక్రాంతి వేళల్లో మెలకువజామున వినిపించే ఢమరుక ధ్వనిని అనుసరించి వీరిని బుడబుక్కల వారని అన్నారు
2. సాధారణ రోజుల్లో వీరు భిక్షాటన చేస్తూ జీవిస్తూ ఉంటారు
3. తెల్లవారుతుండగా వీధుల్లో తిరుగుతూ క్షుద్ర శక్తులను పారదోలుతామని, జ్యోతిష్యాలు చెబుతూ, తాయత్తులు కడుతూ యాచిస్తుంటారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1, 2, 3 సరైనవి బి) 3 సరైనది
సి) 2, 3 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : ఎ**

**వివరణ**

- **బుడబుక్కలు :** వీరు తెలంగాణ ప్రాంతంలో సంచార జాతికి చెందినవారు. సంక్రాంతి వేళల్లో మెలకువ జామున వినిపించే 'ఢమరుక' ధ్వనిని బట్టి వీరిని బుడబుక్కల వారు అని అన్నారు.
- ఆహార్యం ధోతి, నల్లని కోటు, తలపై పాగ, ఒక చేతిలో గొడుగు మరో చేత ఢమరుకంతో 'అంబ పలుకు జగదాంబ పలుకు' అంటూ ఇంటింటికి తిరుగుతారు.
- తెల్లవారుతుండగా వీధుల్లో తిరుగుతూ క్షుద్రశక్తులను పారద్రోలుతామని, జ్యోతిష్యాలు చెబుతూ, తాయత్తులు కడుతూ యాచిస్తుంటారు.
- పల్లె సంస్కృతిలో సంక్రాంతి శోభకు వన్నె తెచ్చేది బుడబుక్కల వారే. సాధారణ రోజుల్లో వీరు భిక్షాటన చేస్తూ జీవిస్తూ ఉంటారు.

**130. మల్లు స్వరాజ్యం గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. మల్లు స్వరాజ్యం :
జననం : 1932 కొత్తగూడెం స్వస్థలం
2. ఈమె విప్లవ మార్గాన్ని ఎంచుకోవడానికి ప్రభావితం చేసిన నవల 'మదర్'

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : బి**

**వివరణ :** మల్లు స్వరాజ్యం

- **జననం :** 1931 కొత్తగూడెం (తుంగతుర్తి మండలం, నల్లగొండ) స్వస్థలం : భర్త మల్లు వెంకటనర్సింహారెడ్డి
- ఈమె చిన్నతనంలోనే గుర్రపు స్వారీ, కత్తియుద్ధం లాంటి విద్యల్లో ప్రావీణ్యం సంపాదించారు.
- ఈమె తల్లిదండ్రులు స్వాతంత్రోద్యమ కాలం నాటి 'స్వరాజ్' అనే నినాదం పట్ల ప్రభావితులై తనకు స్వరాజ్యం అనే పేరు పెట్టారు.
- ఈమె విప్లవ మార్గాన్ని ఎంచుకోవడానికి ప్రభావితం చేసిన నవల మదర్ గోర్కి వెట్టిచాకిరీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆంధ్రమహాసభ పిలుపు మేరకు ఉద్యమాలు చేసింది.
- వెట్టిచాకిరీ బాధితులకు బియ్యాన్ని పంపిణీ చేసింది. తర్వాతి కాలంలో జమిందారీ వ్యవస్థ వ్యతిరేక ఉద్యమంలో దళ కమాండర్‌గా పనిచేసింది. అందుకనే నిజాం ప్రభుత్వం ఈమె తలకు పదివేల రూపాయల నజరానా ప్రకటించింది.
- ఈమె కమ్యూనిస్ట్ సాయుధ పోరాట పరిధిని విస్తరించి జమిందారుల నుంచి భూమిని లాక్కొని పేదలకు పంపిణీ చేసింది. ఈమె 1981 నుంచి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘానికి ఉపాధ్యక్షులుగా కొనసాగారు.

**131. పోచంపల్లి చీరలు కింది వాక్యాలను పరిశీలించండి.**

1. పోచంపల్లిని 'తెలంగాణ సిల్క్ సిటీ' అంటారు
2. పోచంపల్లి 'టై అండ్ డై' అనే రంగుల అద్దకపు పనికి అంతర్జాతీయ స్థాయిలో రెండు దశాబ్దాల కాలంలో పేటెంట్ హక్కు పొందింది
3. 2005లో రాష్ట్రంలో తొలిసారి భౌగోళిక గుర్తింపు పొందిన తొలి వస్తువుగా పోచంపల్లి చీరలు గుర్తింపు పొందాయి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3 సరైనవి

**జవాబు : డి**

**వివరణ :** పోచంపల్లి చీరలు 1800 సంవత్సరం నుంచి ప్రాముఖ్యత పొందాయి.

- 2005లో రాష్ట్రంలో తొలిసారి భౌగోళిక గుర్తింపు పొందిన తొలివస్తువుగా పోచంపల్లి చీరలు గుర్తింపు పొందాయి
- పోచంపల్లి చేనేత కేంద్రంగా, గ్రామీణ పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధి చెందింది.
- పోచంపల్లి గ్రామం చేనేత నూలు, పట్టు చీరలకు ఇతర వస్త్రాలకు ప్రసిద్ధి చెందింది.
- ఈ చీరల అందాన్ని చూసి తీరాలే కాని వర్ణించడం కష్టం. అందుకే పోచంపల్లిని తెలంగాణ సిల్క్ సిటీ అంటారు.
- పోచంపల్లి 'టై అండ్ డై' అనే రంగుల అద్దకపు పనికి అంతర్జాతీయ స్థాయిలో రెండు దశాబ్దాల కాలంలో పేటెంట్ హక్కు పొందింది.
- 1951లో ఆచార్య వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి వేదికైంది. అప్పటినుంచి ఈ ప్రాంతం భూదాన్ పోచంపల్లిగా పేరుగాంచింది.
- పోచంపల్లి భూదానోద్యమ గ్రామంగా, చేనేత వస్త్రాల పుట్టినిల్లుగానే మనందరికీ తెలుసు. కానీ నేడు గ్రామీణ పర్యాటక కేంద్రంగానే కాకుండా తెలుగు సినీ పరిశ్రమకు లొకేషన్ స్పాట్‌గా మారింది.
- స్వామీ రామానంద తీర్థ గ్రామీణ సంస్థ కంప్యూటర్ ఆధారిత నేత డిజైన్‌లను అందిస్తుంది.
- నాటి దర్శక దిగ్గజం శ్యాం బెనెగల్ సుష్మాన్ చిత్రంతో ప్రారంభమైన సినిమా షూటింగ్ పరంపర రోజురోజుకూ పెరగడంతో పాటు అనేక సినిమాలకు వేదికగా మారింది.
- ఇక్కడి చేనేత పరిశ్రమ, గ్రామీణ నేపథ్యంతో కూడిన గ్రామాలు, మండువా ఇళ్లు, పచ్చని పొలాలు సినీ దర్శకులను, నిర్మాతలను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి.

**132. ఒగ్గు కథ గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. కొమురవెల్లి మల్లన్న జాతరలో ఒగ్గుకథను సంప్రదాయబద్ధంగా ప్రదర్శిస్తారు
2. జాతీయ స్థాయిలో ఒగ్గు కథకు గుర్తింపు తెచ్చినవారిలో ప్రముఖులు చుక్క సత్తయ్య, మిద్దె రాములు
3. తెలంగాణ ప్రాంతంలో ఎక్కువగా నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో ఒగ్గు కథ చెప్పేవారున్నారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1, 2 సరైనవి బి) 1, 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 2, 3 సరైనవి

**జవాబు : బి**

**వివరణ :**

- **ఒగ్గుకథ :** కొమురవెల్లి మల్లన్న జాతరలో ఒగ్గు కథను సంప్రదాయబద్ధంగా ప్రదర్శిస్తారు.
- ఒగ్గు అనే వాయిద్యంతో కథ చెప్పే కళారూపమే ఒగ్గుకథ. తెలంగాణ ప్రాంతానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన కళా రూపం ఒగ్గుకథ.
- ఒగ్గు అనే వాయిద్యంతో శివుని వాయిద్యాలు వాయిస్తారు. ఒక పెద్ద డోలు, తాళాలు, ఒగ్గు ప్రధాన వాయిద్యాలుగా ఉంటాయి.
- తెలంగాణ ప్రాంతంలో ఎక్కువగా నల్లగొండ, వరంగల్ జిల్లాలో ఒగ్గుకథ చెప్పేవారున్నారు.
- ఒగ్గు కథలు సామాన్యంగా గొల్ల, కురుమలే కాకుండా ఇతర కులాల వారు కూడా చెబుతుంటారు.
- వీరు ఎక్కువగా చెప్పే కథల్లో ముఖ్యమైనవి బీరప్ప కథ, మల్లన్న కథ, నల్లపోచమ్మ కథ, మాంధాత కథ మొదలైనవి.
- సాధారణంగా కథకుడు తలకు రుమాలు కట్టుకుని గజ్జెలు కట్టుకొని కథ చెబుతుంటే పక్కనున్న వాయిద్యకారులు లయబద్ధంగా వాయిద్యాలను వాయిస్తూ వంతపాడుతారు.
- జాతీయ స్థాయిలో ఒగ్గుకథకు గుర్తింపు తెచ్చిన వారిలో ప్రముఖులు చుక్క సత్తయ్య, మిద్దె రాములు

**133. నాగోబా జాతర గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. నాగోబా జాతరను గోండు గిరిజన జాతికి చెందిన మెస్రం వంశీయులు ప్రజలు ప్రత్యేకంగా జరుపుకొంటారు
2. భీమదేవుడిని పూజించడం వల్ల పంటలు బాగా పండుతాయని, శాంతి విరాజిల్లుతుందని, రోగాలు పోతాయని నమ్మకం
3. భీమదేవుని ఆలయంలో రాత్రంతా నాట్యాలతో గుడుపుతారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1, 2 సరైనవి బి) 1, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3 సరైనవి

**జవాబు : బి**

**వివరణ –** నాగోబా జాతర

- నాగోబా అంటే నాగ దేవత. నాగోబా జాతరను గోండు గిరిజన జాతికి చెందిన మెస్రం వంశీయులు ప్రత్యేకంగా జరుపుకొంటారు. నాగోబా జాతరను గిరిజనులు 10 రోజుల పాటు జరుపుకొంటారు.
- ఈ నాగోబా జాతర ఆదిలాబాద్‌లోని ఇంద్రవల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలోని గోండు గిరిజన తెగ ప్రతి సంవత్సరం పుష్యమాసంలో బహుళ అమావాస్య రోజున జరుపుకొంటారు.
- ఈ బహుళ అమావాస్య రోజున నాగదేవత ప్రత్యక్షమవుతుందని గిరిజనుల విశ్వాసం.
- ఈ నాగోబా జాతరలో గోండులు ఆ సంవత్సరంలో చనిపోయిన తమ పెద్దల పేరున పూజలు నిర్వహిస్తారు.
- ఈ జాతరకు దేశంలో పలు రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వస్తారు.
- ఇది దేశంలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతర, దేశంలో రెండో అతిపెద్ద జాతర.
- ఈ జాతర సందర్భంగా మెస్రం వంశ కొత్తకోడళ్లు పరిచయ కార్యక్రమంలో పాల్గొంటారు. నాగోబా జాతరలో పామును దేవతారూపంలో పూజిస్తారు.
- నాగదేవతను పూజించటం వల్ల పంటలు బాగా పండుతాయని, శాంతి విరాజిల్లుతుందని, రోగాలు పోతాయని నమ్మకం.
- ఇక్కడ భీమదేవుని ఆలయంలో రాత్రంతా నాట్యాలతో గడుపుతారు. ఇక్కడ గల ఆదిశేషునికి పూజలు చేస్తారు.
- ఈ జాతరలో చివరి రోజున దర్బార్ జరుగుతుంది. 1944లో ప్రొ. హైమన్ డార్ఫ్ అనే గిరిజన స్కాలర్ నాగోబా జాతర సందర్భంగా గోండు దర్బార్‌ను నిర్వహించడానికి కలెక్టర్‌ను ఆహ్వానించి గిరిజన సమస్యలను విన్నవించుకునే సంప్రదాయాన్ని ప్రారంభించారు.
- ఈ నేపథ్యంలో నాగోబా జాతర సమయంలో గోండు జాతి వారు తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంప్రదాయం ప్రస్తుతం కూడా కొనసాగుతుంది.

**134. కొండగట్టు జాతర గురించి కింది వాక్యాలను పరిశీలించండి.**

1. కొండగట్టు జాతర జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామం సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతుంది
2. ఈ ఆలయాన్ని కొడిమ్యాలకు చెందిన కృష్టారావు దేశ్‌ముఖ్ నిర్మించారు
3. ఈ దేవాలయంలోని 45 రోజులపాటు పూజలు చేస్తే సంతానం కలుగుతుందని భక్తులు భావించడం జరుగుతుంది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**

ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3 సరైనవి

**జవాబు : ఎ**

**వివరణ :** కొండగట్టు జాతర జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామ సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతుంది. ఇక్కడ జరిగే జాతరనే కొండగట్టు జాతర అంటారు. ఈ ఆలయాన్ని కొడిమ్యాలకు చెందిన కృష్ణారావు దేశ్‌ముఖ్ నిర్మించారు.

- ఇక్కడ కొండపైన ఆంజనేయస్వామి క్షేత్రపాలకుడైన బేతాళస్వామి ఆలయం, కొండ రాయల భోజ పోతన గుహలు, సీతమ్మ కన్నీటి ధారలు, శ్రీరాముని పాదముద్రలు ఉన్నాయి.
- ఈ దేవాలయంలో విగ్రహంలో ఆంజనేయ స్వామి ఒకవైపు, మరోవైపు నరసింహస్వామి ఆంజనేయస్వామి ముఖంతో కలిగి ఉండటం ఈ దేవాలయం ప్రత్యేకత.
- శంఖుచక్రాలు, హృదయంలో సీతారాములను కలిగి ఉండటం విశేషం.
- ఆంజనేయస్వామి క్షేత్ర పాలకుడైన భేతాళ స్వామి ఆలయం కొండపై ఉంది.
- 41 రోజులు ఆంజనేయస్వామి దీక్ష తీసుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ దేవాలయంలో 40 రోజుల పాటు పూజలు చేస్తే సంతానం కలుగుతుందని భక్తులు నమ్ముతారు.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



విద్య, ఉద్యోగ సమాచారం

### సెంట్రల్ బ్యాంక్‌లో..

**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్పెషలిస్ట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 253
- **పోస్టులు:** స్పెషలిస్ట్ ఆఫీసర్
- **విభాగాలు:** ఐటీ (జావా, కోబాల్, డాట్‌నెట్ డెవలపర్స్), అడ్మినిస్ట్రేషన్, ఆర్కిటెక్ట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 3
- **వెబ్‌సైట్:** https://ibpsonline.ibps.in/cbimoct24/

### సీడాక్ హైదరాబాద్‌లో..

**హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 98
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ ఇంజినీర్, మేనేజర్/ప్రోగ్రామర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 5
- **వెబ్‌సైట్:** https://careers.cdac.in

### టెక్నీషియన్ పోస్టులు..

**డెహ్రాడూన్‌లోని వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 16
- **పోస్టులు:** టెక్నికల్ అసిస్టెంట్, టెక్నీషియన్, జూనియర్ స్టెనోగ్రాఫర్, కుక్, ల్యాబ్ అటెండెంట్, డ్రైవర్
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** 2025, జనవరి 1
- **వెబ్‌సైట్:** https://wii.gov.in

### పోటీ పరీక్షల ప్రత్యేకం

- పాలిటీ, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# పీఎస్ఎల్‌వీ సీ-37ను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్



1. తపాలా రంగం పాత్రపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏ రోజున ప్రపంచ తపాలా దినోత్సవాన్ని జరుపుకొంటారు?
1) అక్టోబర్ 8 2) అక్టోబర్ 9
3) ఆక్టోబర్ 6 4) అక్టోబర్ 5
2. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హర్యానాలో ఏ పార్టీ అధికారంలో వచ్చింది?
1) బీజేపీ 2) ఆప్
3) బీఎస్పీ 4) ఐఎన్‌సీ
3. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మెషిన్ లెర్నింగ్ చేసిన అద్భుతమైన కృషికి గాను జాన్ జె.హాఫ్‌ఫీల్డ్, జాఫ్రీ హింటన్‌లకు ఏ రంగంలో 2024 నోబెల్ బహుమతి లభించింది?
1) ఫిజిక్స్ 2) కెమిస్ట్రీ
3) శాంతి 4) ఎకనామిక్స్
4. దేశంలో మ్యూచువల్ ఫండ్ స్పేస్‌లోకి ప్రవేశించడానికి బ్లాక్‌రాక్‌తో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ జాయింట్ వెంచర్ సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నుంచి ఆమోదం పొందింది. బ్లాక్ రాక్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) పారిస్ 2) బెర్లిన్
3) స్విట్జర్లాండ్ 4) న్యూయార్క్
5. అవిరాల్ జైన్ ఏ సంస్థకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
1) SEBI 2) SIDBI
3) RBI 4) IDBI
6. డిస్‌కనెక్ట్ 4.0ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఏ నగరంలో ప్రారంభించారు?
1) నోయిడా 2) ముంబయి
3) ఢిల్లీ 4) హైదరాబాద్
7. సముద్ర సహకారాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో అక్టోబర్ 8 నుంచి 18 వరకు మలబార్ ఇంటర్నేషనల్ నేవల్ ఎక్సర్‌సైజ్ 2024కి ఏ భారతీయ నగరం ఆతిథ్యం ఇవ్వనుంది?
1) ముంబయి 2) విశాఖపట్నం
3) చెన్నై 4) జోధ్‌పూర్
8. ఎయిర్‌చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్‌సింగ్ తర్వాత వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు ఎవరు స్వీకరించారు?
1) సుజీత్ పుష్పాకర్ ధర్‌కర్
2) సుబ్రటో ముఖర్జీ
3) ప్రతాప్ చంద్ర లాల్
4) మార్షల్ దిల్‌భాగ్ సింగ్
9. హెచ్‌డీఎఫ్‌సీ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ తన మొత్తం వంద శాతం వాటాను 192 కోట్లకు ఎవరికి విక్రయించనున్నట్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రకటించింది?
1) వర్మ సుందరి ఇన్వెస్ట్‌మెంట్
2) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
3) బ్యాంక్ ఆఫ్ బరోడా
4) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
10. నిజాత్ మెయినా పథకాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
1) జార్ఖండ్ 2) ఉత్తరప్రదేశ్
3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం
11. 500 మిలియన్ డాలర్ల బ్లూ ఫైనాన్స్ లోన్ కోసం ఏ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్‌తో యాక్సిస్ బ్యాంకు భాగస్వామ్యం కలిగి ఉంది?
1) ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్
2) మల్టీ లేటరల్ ఇన్వెస్ట్‌మెంట్ గ్యారంటీ ఏజెన్సీ
3) వరల్డ్ హెల్త్ సెంటర్
4) ఇంటర్నేషనల్ డిస్‌ప్యూట్స్ ఇన్వెస్ట్‌మెంట్
12. నేషనల్ పోస్టల్ వీక్‌ను ఎవరు ప్రారంభించారు?
1) రవిశంకర్ ప్రసాద్
2) అశ్విని వైష్ణవ్
3) కృష్ణ కుమార్ యాదవ్
4) పీయూష్ గోయల్
13. 'ఫట్టా-2' అనే హైపర్ సోనిక్ బాలిస్టిక్ క్షిపణిని ఏ దేశం అభివృద్ధి చేసింది?
1) రష్యా 2) ఇజ్రాయెల్
3) ఇరాన్ 4) చైనా

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. 2 | 2. 1 | 3. 1 | 4. 4 | 5. 3 |
| 6. 3 | 7. 2 | 8. 1 | 9. 1 | 10. 4 |
| 11. 1 | 12. 3 | 13. 3 | | |

1. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనతో సహ అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాల కింద 2024 జులై నుంచి ఎప్పటివరకు సార్వత్రికమైన బలవర్ధకమైన బియ్యం సరఫరాను కొనసాగించడానికి పీఎం మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 2026
2) డిసెంబర్ 2028
3) డిసెంబర్ 2030
4) డిసెంబర్ 2038
2. ప్రొటీన్ పరిశోధనకు మార్గదర్శకత్వం వహించినందుకు కెమిస్ట్రీ 2024లో నోబెల్ బహుమతి ఎవరికి లభించింది?
1) David Baker, Demis Hassabis and John Jumper
2) Demis Hassabis, Charles M.rice fengzhang
3) John Jumper, Jennifer Doudna and Andrea Ghez
4) Reinhard Genzel, David Baker and drew
3. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2024లో 127 దేశాల్లో భారత్ ర్యాంకు?
1) 85 2) 95 3) 105 4) 115
4. హర్యానాలో మూడోసారి మెజారిటీ సాధించిన రాజకీయ పార్టీ?
1) ఆప్ 2) బీజేపీ
3) జేడీయూ 4) ఐఎన్‌సీ
5. రెండో ఐదేళ్ల కాలానికి ట్యునీషియా అధ్యక్షుడిగా ఎవరు తిరిగి ఎన్నికయ్యారు?
1) Beji Cald essebsi
2) Moncef marzouki
3) Habib bourguiba
4) Kais saied
6. మధ్యప్రదేశ్‌లో ఉస్తాద్ అల్లావుద్దీన్ ఖాన్ ఫెస్టివల్ ఏ నగరంలో ప్రారంభం కానుంది?
1) ఇండోర్ 2) భోపాల్
3) మైహర్ 4) కోల్‌కతా
7. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని ఏ సంవత్సరంలో మొదటిసారి జరుపుకొన్నారు?
1) 1991 2) 1992
3) 1993 4) 1994
8. ఆసియాలో అతిపెద్ద, ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఇమేజింగ్ చెరెన్కోవ్ టెలిస్కోప్ ఎంఏసీఈ ఎక్కడ ప్రారంభించారు?
1) లడఖ్ 2) శ్రీనగర్
3) సిమ్లా 4) లేహ్
9. 21వ ఏషియన్-ఇండియా సమ్మిట్, 19వ తూర్పు ఆసియా సమ్మిట్‌ను ఏ నగరంలో నిర్వహిస్తున్నారు?
1) జకర్తా 2) వియాంటియానే
3) బ్యాంకాక్ 4) న్యూఢిల్లీ
10. ట్రాకోమాను ప్రజారోగ్య సమస్యగా తొలగిస్తున్నట్లు ఏ సంస్థ ప్రకటించింది?
1) రెడ్‌క్రాస్ 2) యునిసెఫ్
3) సీడీసీ
4) డబ్ల్యూహెచ్‌వో
11. జాతీయ రహదారుల వెంట ప్రపంచ స్థాయి సేవలను నెలకొల్పేందుకు ఉద్దేశించిన విధానం పేరు?
1) Humsafar policy
2) Commuter safty policy
3) Highway development policy
4) National highway policy
12. సాహిత్యంలో 2024 నోబెల్ బహుమతిని ఎవరు గెలుచుకున్నారు?
1) హరుకి మురాకమి
2) హాన్ కాంగ్
3) సల్మాన్ రష్దీ 4) మార్గరెట్
13. ప్రభుత్వం ఆమోదించిన బీహార్ రెండో టైగర్ రిజర్వ్ పేరు?
1) రాజ్‌గిర్ 2) వాల్మీకి
3) కైమూర్ 4) వికారంశిలా
14. పీఎస్ఎల్‌వీ సీ-37ను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
1) ESA 2) ISRO
3) NASA 4) Space-X
15. లోథాల్ నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ ఎక్కడ అభివృద్ధి చేస్తున్నారు?
1) ఒడిశా 2) తమిళనాడు
3) మహారాష్ట్ర 4) గుజరాత్
16. IBSAMAR VIII వ్యాయామం ఏ దేశంలో నిర్వహిస్తున్నారు?
1) బ్రెజిల్ 2) దక్షిణాఫ్రికా
3) ఇండియా 4) శ్రీలంక
17. WAZA కన్జర్వేషన్ అవార్డుకు ఫైనలిస్ట్‌గా ఏ జూ రెండ్‌పాండా ప్రోగ్రామ్ ఎంపికైంది?
1) మైసూరు జూ
2) పద్మజానాయుడు హిమాలయన్ జూ
3) నందకనం పార్కు
4) అలీపూర్ గార్డెన్స్
18. భారతదేశం కొత్తగా ఆమోదించిన చంద్ర మిషన్ పేరు?
1) గగన్‌యాన్
2) మార్స్ ఆర్బిట్ మిషన్
3) లుపెక్స్
4) చంద్రయాన్-3
19. రఫెల్ నాదల్ 22 గ్రాండ్‌స్లామ్-సింగిల్స్ టైటిళ్లను గెలుచుకున్న తర్వాత 38 సంవత్సరాల వయస్సులో టెన్నిస్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను ఏ దేశానికి చెందినవాడు?
1) ఆస్ట్రేలియా 2) న్యూజీలాండ్
3) బెలారస్ 4) స్పెయిన్
20. 2024 ఆర్కిటిక్ ఓపెన్ ఏ దేశంలో జరుగుతుంది?
1) స్వీడన్ 2) ఫిన్లాండ్
3) నార్వే 4) ఐస్‌ల్యాండ్
21. 38వ జాతీయ క్రీడలు ఏ రాష్ట్రంలో జరగనున్నాయి?
1) ఉత్తరప్రదేశ్ 2) మధ్యప్రదేశ్
3) ఉత్తరాఖండ్ 4) హిమాచల్ ప్రదేశ్
22. అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఎప్పుడు జరుపుకొంటారు?
1) అక్టోబర్ 11 2) అక్టోబర్ 12
3) అక్టోబర్ 13 4) అక్టోబర్ 14
23. ఇటీవల అంతర్జాతీయ టెన్నిస్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన క్రీడాకారుడు?
1) రఫెల్ నాదల్ 2) రోజర్ ఫెదరర్
3) ఆండీ ముర్రే 4) జకోవిచ్
24. 2024లో ప్రపంచ వలస పక్షుల దినోత్సవం పక్షుల వలస చక్రాల్లో కీలకమైన సంఘటనలను గుర్తించడానికి ఏ రెండు తేదీల్లో నిర్వహిస్తారు?
1) ఏప్రిల్ 10, అక్టోబర్ 9
2) మే 11, అక్టోబర్ 12
3) జూన్ 15, నవంబర్ 20
4) మే 1, అక్టోబర్ 1
25. ఆర్మీ చీఫ్ 'అగ్నియాస్త్ర' మల్టీ-టార్గెట్ డిటోనేషన్ పరికరాన్ని ఏ నగరంలో ప్రారంభించారు?
1) శ్రీనగర్ 2) గువాహటి
3) లేహ్ 4) గాంగ్‌టక్
26. టాటా ట్రస్ట్‌ల చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) నోయల్ టాటా 2) కైరుస్ మిస్త్రీ
3) విజయ్ సింగ్ 4) నటరాజన్
27. 2024లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏ మూడు దేశాలను సందర్శించిన మొదటి భారత దేశాధినేత అవుతారు?
1) మొరాకో, లిబియా, ఇథియోపియా
2) నైజీరియా, ఘనా, సెనెగల్
3) ఈజిప్ట్, ట్యునీషియా, కెన్యా
4) అల్జీరియా, మారిటానియా, మలావి
28. ప్రపంచ వన్యప్రాణి నిధి నివేదిక ప్రకారం గత 50 ఏళ్లలో ప్రపంచ వన్యప్రాణుల జనాభా ఎంత శాతం తగ్గింది?
1) 50 శాతం 2) 60 శాతం
3) 73 శాతం 4) 85 శాతం
29. 2024 కోసం రెండో ఆర్మీ కమాండర్ల కాన్ఫరెన్స్ ఒకటో దశ ఎక్కడ నిర్వహించారు?
1) పుణె 2) జైపూర్
3) గాంగ్‌టక్ 4) న్యూఢిల్లీ
30. 2024లో భారత పురుషుల జట్టు ఏ క్రీడా ఈవెంట్‌లో వరుసగా మూడో కాంస్య పతకాన్ని గెలుచుకుంది?
1) ఏషియన్ టెన్నిస్ చాంపియన్‌షిప్
2) ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్
3) ఏషియన్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్
4) ఏషియన్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్
31. భారత నౌకాదళం 6వ క్షిపణి కమ్ మందుగుండు సామగ్రిని ప్రయోగించింది. ఈ బార్జ్ పేరు?
1) Lsam 10 2) Ins vikranth
3) Lsam 12 4) Ins virat
32. ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
1) అక్టోబర్ 11 2) అక్టోబర్ 12
3) అక్టోబర్ 13 4) అక్టోబర్ 14
33. డాంగ్ ఫెంగ్-26 క్షిపణిని ఏ దేశం అభివృద్ధి చేసింది?
1) చైనా 2) రష్యా
3) ఇజ్రాయెల్ 4) ఇరాన్
34. ప్రపంచ మంచు చిరుతల దినోత్సవం ఏ రోజున జరుపుకొంటారు?
1) అక్టోబర్ 21 2) అక్టోబర్ 22
3) అక్టోబర్ 23 4) అక్టోబర్ 24

**జవాబులు**

| | | | | |
|---|---|---|---|---|
| 1. 2 | 2.1 | 3. 3 | 4. 2 | 5.4. |
| 6. 3 | 7.2 | 8. 1 | 9. 2 | 10.4 |
| 11.1 | 12.2 | 13.3 | 14.2 | 15.4 |
| 16.2 | 17.2 | 18.3 | 19.4 | 20.2 |
| 21.3 | 22.1 | 23.1 | 24.2 | 25.4 |
| 26.1 | 27.4 | 28.3 | 29.3 | 30.4 |
| 31.3 | 32.2 | 33.1 | 34.3 | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639

